నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
ADILABAD
పేజీలు PAGES : 12





మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్‌కు భారీ షాక్

- పార్టీకి గుడ్‌బై చెప్పిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, కొట్నాక్ రమేశ్
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచ్చయ్య సైతం..
- మ్యానిఫెస్టోకు ఆకర్షితురాలినయ్యే గులాబీ కండువా కప్పుకున్న : సరస్వతి
- పాల్గొన్న మంత్రి ఐకేరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే సక్కు, రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల
- కారెక్కేందుకు క్యూ కడుతున్న నేతలు

.. వివరాలు 8లో





నిర్మల్ సభా వేదికపై నుంచి నమస్కరిస్తున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

భైంసా సభా వేదికపై నుంచి అభివాదం చేస్తున్న ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసా పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనసందోహంతో కిక్కిరిసిన సభా ప్రాంగణం, వేదికపై నుంచి విజయకేతనం చూపుతున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

# జయహో.. నాయకా..

మధ్యపేజీలో

## గులాబీ శ్రేణుల్లో జోష్ నింపిన సీఎం కేసీఆర్ సభలు

- ఆలోచింపజేసిన గులాబీ దళపతి ప్రసంగం
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఉక్కిరిబిక్కిరి
- రెట్టించిన ఉత్సాహంలో దూసుకుపోతున్న అభ్యర్థులు

**నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముథోల్** నియోజకవర్గాల్లో రెండు రోజులపాటు జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'లు సూపర్ డూపర్ హిట్టు అయ్యాయి. భారీగా జనం తరలిరావడం, సీఎం కేసీఆర్ ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఆలోచింపజేసేలా ఉండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే రైతుబంధు, కరెంటు, పింఛన్లు ఆగిపోతాయని తమ ప్రసంగంలో పేర్కొనడంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఊళ్లకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పాలన, ఇంతకు ముందు ఇతర పార్టీల పాలనపై చర్చ పెట్టాలని సూచించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. గులాబీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం ఉధృతం చేశారు. భారీ ఎత్తున ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఇగ, సభకు వచ్చిన జనతరంగాన్ని చూసి ప్రతిపక్ష నాయకుల్లో వణుకు మొదలైంది. గులాబీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారనే తేలిపోవడంతో డిపాజిట్ వస్తోందా? లేదా? అనే సందిగ్ధంలో పడ్డారు. **- నిర్మల్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ)**



## దండారికి వేళాయే..

- రేపటి నుంచి ఊరూరా వేడుకలు
- నేడు ఝరి గ్రామంలో భోగి పండుగ
- ఆటాపాటలతో మార్మోగనున్న గూడేలు
- గుస్సాడీ నృత్యాలు.. హాస్య నాటికలతో వినోదం
- దేవతలకు సంప్రదాయ పూజలు
- అతిథులకు ఆహ్వానం.. విందు

.. మధ్యపేజీలో

## మహిళలకు ఆరోగ్య 'మస్తు'

..2లో

- ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు దవాఖానల్లో వైద్య పరీక్షలు
- ఎనిమిది నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న చికిత్స

**ప్రజారోగ్యానికి** పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం మహిళలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. ఇందులో భాగంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి 'ఆరోగ్య మహిళ' పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన(మార్చి 8న) ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఆదిలాబాద్ జిల్లాలోని ఐదు ప్రభుత్వ వైద్యశాలల్లో అమలవుతుండగా మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. ఇప్పటివరకు 22,176 మంది వైద్యానికి వచ్చారు.

**- ఆదిలాబాద్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ)**



### ఆదిలాబాద్ జిల్లా సమాచారం..

| | |
|---|---|
| ఆరోగ్య మహిళ దవాఖానలు | 5 |
| వైద్యం కోసం వచ్చిన వారు | 22,176 |
| 40 ఏండ్లలోపు వారు | 11,449 |
| 40 ఏళ్లు దాటిన వారు | 10,727 |
| వివిధ పరీక్షలు చేసిన వారి సంఖ్య | 3,250 |
| రెఫర్ చేసిన వారి సంఖ్య | 621 |

